ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

తూర్పుగోదావరి
16
శనివారం 21 జూలై 2018



జేఎన్టీయూకేలోని
ఐఎస్టీ భవనం

# ఏవియానిక్స్ విద్యార్థులకు అపారమైన ఉద్యోగావకాశాలు

## జేఎన్టీయూకే స్కూల్ ఆఫ్ ఏవియానిక్స్ ప్రోగ్రాం డైరెక్టర్ ఎంఎస్ ప్రభాకర్

**జేఎన్టీయూకే, జూలై 20:** ఎంటెక్ ఏవియానిక్స్ పూర్తిచేసిన విద్యార్థులకు అపారమైన ఉద్యోగావకాశాలు లభిస్తాయని జేఎన్టీయూకే స్కూల్ ఆఫ్ ఏవియానిక్స్ ప్రోగ్రాం డైరెక్టర్ ఎం.శ్రీనివాస్‌ప్రభాకర్ తెలిపారు. వర్సిటీలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో 7 విభాగాలలో ఎంటెక్‌పీజీ కోర్సులుండగా వాటిలో స్కూల్ ఆఫ్ ఏవియానిక్ విభాగం ఒకటి. ఈ కోర్సు విధి విధానాలను వివరాలను ఎంఎస్ ప్రభాకర్ మాటలలో తెలుసుకుందాం.

- ఎంటెక్ ఏవియానిక్స్ కోర్సులో 25 సీట్లు అందుబాటులో ఉంటాయి. వాటిలో 12 సీట్లను గేట్ పరీక్ష, 6సీట్లను ఏపీపీజీఈ సెట్ ద్వారా, 7సీట్లను స్పాన్సర్డ్ కోటాలోనూ భర్తీచేస్తారు.
- బీటెక్ ఈసీఈ, సీఎస్ఈ, ఈఈఈ, ఏరోనాటికల్ ఇంజనీరింగ్, ఏరోస్పేస్ ఇంజనీరింగ్ పూర్తిచేసి గేట్, ఏపీపీజీఈ సెట్‌లలో అర్హత పొందిన విద్యార్థులు ఈ కోర్సుకు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులు.
- జేఎన్టీయూకేకు అనుబంధంగా ఉన్న కొన్ని కళాశాలల్లో బీటెక్ ఏరోనాటికల్ ఇంజనీరింగ్, ఏరోస్పేస్ ఇంజనీరింగ్ కోర్సులను నిర్వహిస్తున్నారు.
- ఈ కోర్సులన్నీ రెగ్యులర్ ఇంజనీరింగ్ కోర్సులు కాదు. అడ్వాన్స్‌డ్ ఇంటర్ డిసిప్లనరీ కోర్సులు మాత్రమే. ఈకోర్సును జేఎన్టీయూకేలో ప్రారంభించి 8 సంవత్సరాలు అయ్యింది.
- ఎంటెక్ ఏవియానిక్స్ విద్యార్థులకు సైంట్, టీసీఎస్, టెక్‌మహీంద్ర, టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్, హనీవెల్, రాక్‌వెల్, హెచ్‌ఏఎల్ వంటి ప్రముఖ కంపెనీలలో ఉద్యోగాలు లభిస్తాయి. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులకు ప్రారంభ వేతనం ఏడాదికి సుమారు 3.50 లక్షలు ఉంటుంది. భారతదేశంలో ఉద్యోగాలు లభించేందుకు ఎక్కువగా ఏవియానిక్స్ విద్యార్థులకు అవకాశాలు ఉన్నాయి.
- ఈరంగంలో రాబోయే రోజుల్లో కొన్ని మార్పులు రానున్నాయి. ఆటోమేటిక్ ల్యాండింగ్ సిస్టమ్ కూడా త్వరలో రానుంది. ఏవియానిక్స్ ద్వారా డ్రోన్‌లలో కెమెరాలను అమర్చుతారు. అదే విధంగా యూఏవీ (అన్‌మ్యాన్డ్ ఏరియల్‌వెహికిల్)ను తయారు చేస్తున్నారు.
- ఏవియానిక్స్ విద్యార్థులు సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్, ఎంబెడెడ్ సిస్టమ్స్‌పై పట్టు సాధించాలి. అదేవిధంగా ప్రోగ్రామింగ్, ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్‌పై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉంటే ఈ కోర్సులో రాణించవచ్చు.



ఐఎస్టీలోని స్కూల్ ఆఫ్ ఏవియానిక్స్ విభాగం


స్కూల్ ఆఫ్ ఏవియానిక్స్ ప్రోగ్రాం డైరెక్టర్ ఎం. శ్రీనివాస్‌ప్రభాకర్